


# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 23 జనవరి 2026 - పేజీలు 10




## కోటప్పకొండలో అన్ని మౌలిక వసతుల

# అభివృద్ధికి సహకారం

- కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కోటప్పకొండలో ప్రత్యేక పూజలు
- జింకలకు స్వయంగా ఆహారం అందించిన ఉప ముఖ్యమంత్రి
- రూ.3.90 కోట్ల నూతన రహదారికి ప్రారంభోత్సవం చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కోటప్పకొండలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం త్రికోటేశ్వర స్వామిని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం త్రికోటేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకు న్నారు. హెలిపాడ్ వద్ద నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదల వాడ అరవింద్ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ జానసైదా తదితరులు ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఘాట్ రోడ్డు మార్గం ద్వారా కొండపైకి చేరుకున్నారు. మేధా దక్షిణామూర్తి స్వరూపంలో ఉన్న త్రికోటేశ్వర స్వామి పాదాభిషేక సేవలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రో చ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు

> అనంతరం కోటప్పకొండ నుంచి కొత్తపాలెం వరకు రూ.3.90 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రహదారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.



రామకృష్ణ ఉప ముఖ్య మంత్రికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఆయన సతీమణి సుధారాణి దంపతులు ఉప ముఖ్య మంత్రిని

2 లో



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సభ కార్డు

# ఇన్చార్జిగా కన్నా రవి దేవరాజు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కిసాన్ గుర్తింపు కార్డు,లారీ ట్రాన్స్పోర్ట్ కార్డు దుకాణ దారులకు, ఫర్టిలైజర్స్ ఏజెన్సీలకు, వ్యవసాయ శాఖ గిడ్డంగులకు కిసాన్ సభ కార్డులు వర్తించును. ఈ కిసాన్ కార్డుల వల్ల రైతులకు గిట్టుబాటు ధర, సొసైటీలు పెట్టుకోవడానికి అదేవిధంగా రైతులకు త్వరలో ఈకార్డు ఉన్నవారికి ఇన్సూరెన్స్ సదుపాయం కూడా

మిగతా 2 లో..

# మనమే స్టేట్ టాపర్‌లు కావాలి

**- విజువలైజేషన్ టెక్నిక్‌తో గ్రోత్ మైండ్ సెట్ కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పది పరీక్షలలో మనమే స్టేట్ టాపర్ లు కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రభుత్వ యాజమాన్య

మిగతా 2 లో..

# చిప్స్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (చిప్స్) ఆధ్వర్యంలో, "ఇన్నోవేట్ ఫార్మా 2026" రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఎమర్జింగ్ ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ డ్రగ్ డిస్కవరీ బుధవారం ఘనంగా ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా విద్యాధర తెలిపారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా. ఆర్. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. డా. కె. మధు మూర్తి, ఏపీఎస్ సి హెచ్ ఈ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. డా. కె. గంగాధర రావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్ చార్జ్ వైస్-చాన్సలర్ విశిష్ట అతిథి గా పాల్గొన్నారు. అతిథులుగా డా. చిన్ స్వీ యీ, ప్రోగ్రామ్ డైరెక్టర్, ఎంఏ

2 లో




# కోటప్పకొండలో అన్ని మౌలిక వసతుల అభివృద్ధికి సహకారం





మొదటి పేజీ తరువాయి

ఘనంగా సత్కరించారు. కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కళ్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయం గా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంర క్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీ శాఖఅధికా రులు ఆయనకు వివరించా రు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూబాగాన్ని పార్కు లో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్కులో ఉన్న వృక్ష జాతుల వివరాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్ ను పరిశీలించి, దాని నిర్వహణ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వార్షిక తిరునాళ్ల సమయంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రమాదాల నివారణకు ఈ రహదారి ఎంతో ఉపయోగక రంగా ఉండనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామిని లక్షలాది భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉప



ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో రూ.3.90 కోట్లతో నూతన రహదారి ప్రారంభించటం ఎంతో ఆనందకరం. ఈ రహదారి వల్ల కోటప్పకొండకు వచ్చే భక్తులకు ప్రయాణం సులభమవడమే కాకుండా తిరునాళ్ల సమయంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయి. భవిష్యత్తులో కూడా కోటప్పకొండ లో అన్ని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడు తూ కోటప్పకొండ కేవలం ఒక పుణ్యక్షేత్రమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాస కేంద్రమని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర క్షేత్రాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాబోయే వార్షిక తిరునాళ్లను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జాయింట్ కలెక్టర్ సంజన, రాష్ట్ర గ్రంథాల య సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకు లు, దేవాదాయ శాఖ అధికా రులు, పోలీసు అధి కారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనమే స్టేట్ టాపర్‌లు కావాలి

మొదటి పేజీ తరువాయి

పాఠశాలల విద్యార్థులకు "విజయం మనదే" కార్యక్రమంను ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గుంటూరు జిల్లా నుండి స్టేట్ టాపర్ లుగా ఉండాలని వివిధ కార్యక్రమాలను చేపడుతున్నా మని, అందులో వంద రోజుల కార్యక్రమం ఒకటని చెప్పారు. "మీ భవిష్యత్తు బాగుండాలి" అన్నారు. భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి మెట్టు అని దానిలో అద్భుత ప్రతిభ కనబరచాలని సూచించారు.

### భయం వద్దు.. ఆత్మవిశ్వాసం ఉండాలి...

ఎవరికైనా పరీక్ష అంటే భయం ఉందా? అని జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రశ్నించారు. కొద్ది మంది భయం ఉంది అంటూ చేతులు ఎత్తారు. భయం అవసరం లేదు.. ఆత్మవిశ్వాసం ఉండాలి.. బాగా చదవాలి.. అంతే ఉత్తీర్ణత సాధించగలమని పేర్కొన్నారు. అయితే అతి ఆత్మవిశ్వాసం ఉండరాదని హితవు పలికారు. ప్రతి మార్కు అవసరమే అన్నారు. ప్రతి ఒక్కరూ స్టేట్ టాపర్ గా రావాలి అని ప్రేరేపించారు. చిన్న టిప్స్ తెలుసుకుంటే స్టేట్ టాపర్ కావచ్చు అన్నారు. ఇప్పటి నుంచి రోజు రాయడం ప్రాక్టీస్ చేయాలని కోరారు.

వాడుకోవాలన్నారు. బాగా చదవాలి.. ర్యాంక్ లు సాధించాలి.. ఉన్నత స్థాయి అందుకోవాలని ఆకాంక్షించారు.

### తల్లిదండ్రులు గర్వపడాలి..

"తల్లిదండ్రులు గర్వపడే విధంగా మీరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలి" అని జిల్లా కలెక్టర్ ప్రేరణ కల్పించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. వారి కష్టాలకు ఫలితం చూపించాలి అన్నారు. ప్రతి రోజు నైపుణ్యాలు అభివృద్ధికి ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. "గ్రోత్ మైండ్ సెట్" కలిగి ఉండాలన్నారు. మిమ్మల్ని మీరు ప్రతి క్షణం ఉత్తమ భవిష్యత్తు దిశగా మానసికంగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కష్టపడితే సౌకర్యవంతమైన జీవితం లభిస్తుందని... సౌకర్యవంతం కోరుకుంటే భవిష్యత్తులో కష్టపడాల్సి వస్తుందని తెలిపారు.

### పెద్ద గోల్ పెట్టుకోవాలి...

మీకు గోల్ ఉందా... అని ప్రశ్నించారు. విద్యార్థులు వారి గోల్ లను తెలిపారు. పెద్ద గోల్ పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. "విజువలైజేషన్" టెక్నిక్ ను ఉపయోగించుకోవాలని కోరారు. పదవ తరగతి పరీక్షలకు బాగా చదువుతున్నాను, పరీక్షలు బాగా రాస్తున్నాను, మంచి మార్కులు సాధించాను అని ప్రతి క్షణం విజువలైజేషన్ చేసుకోవాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి "యూ ఆర్ ఆల్ వెరీ లక్కీ" అని పేర్కొంటూ, ఎందుకో తెలుసా అని ప్రశ్నించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు తెలియజేయగా... ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని ఉత్తమ విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. అయితే ఒత్తిడి లేని స్వేచ్ఛను భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా మంచికి

### స్టేట్ టాపర్ లు అవుతాం.. మీతో కంగ్రాట్స్ చెప్పించుకుంటాం..

జిల్లా కలెక్టర్ ప్రసంగానికి ఉత్తేజితుల్సిన విద్యార్థులు "స్టేట్ టాపర్ లు అవుతాం.. మీతో కంగ్రాట్స్ చెప్పించుకుంటాం" అని జిల్లా కలెక్టర్ తో అన్నారు. మీరు చెప్పిన ఆత్మవిశ్వాసం, గోల్, విజువలైజేషన్ టెక్నిక్, గ్రోత్ మైండ్ సెట్ అంశాలు గొప్ప ప్రేరణ ఇచ్చాయని.. ఇదే స్ఫూర్తితో మా లక్ష్యాలు చేరుకుంటామని కొంత మంది చెప్పగా, తమీమ్ అన్సారియా లాగా ఐ.ఏ.ఎస్ అవుతామని కొంత మంది విద్యార్థులు చెప్పారు. ఇప్పటి వరకు చిన్న గోల్ తో ఉన్నామని, ఇప్పటి నుంచి పెద్ద గోల్ పెట్టుకోవాలనే ప్రేరణ పొందామని మరి కొందరు చెప్పారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పరీక్షలు రాసే విధానంలో టెక్నిక్ లను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ఇతర విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సభ కార్డు ఇన్చార్జిగా కన్నా రవి దేవరాజు

మొదటి పేజీ తరువాయి

కల్పించే పరిస్థితి ఉంది రైతు సోదరులందరూ ఈ కిసాన్ సభ కార్డులు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. కన్నా రవి దేవరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రైతులందరికి కూడా ఈకార్డుని అందించే విధంగా పనిచేస్తానని తెలియజేయడం జరిగింది. కార్మికులు కర్షకులు రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా ఈ కిసాన్ రైతుసభ సేవలు అందిస్తుందని తెలిపారు కన్నా రవి దేవరాజుని పలువురు అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, పాలపాటి రవికుమార్, ఈదర శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, ఈమని మాధవరెడ్డి, పెసల వెంకటేష్, శ్రీకాకుళం భాస్కర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# చిప్స్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పీసీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఐ ఎం యు యూనివర్సిటీ; ప్రొఫెసర్ డా. మొహ్ద్ జుల్కెఫెలి, డైరెక్టర్, క్వాలిటీ, ఐఎంయు యూనివర్సిటీ, మలేషియా; మరియు డా. వాసుదేవరావు, ఈ-లెర్నింగ్ లీడ్, ఏ కోఆర్డినేటర్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఐ ఎం యు యూనివర్సిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డా. సి.ఎన్. శ్రీనివాస్, కోశాధికారి ఆర్. గోపాలకృష్ణగారు , ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యాధర సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సదస్సు ద్వారా అకాడమిక్ పరిశోధన మరియు పరిశ్రమ అవసరాల మధ్య వంతెనగా నిలుస్తుందని, యువ పరిశోధకులు కొత్త ఔషధ పంపిణీ విధానాలు, ఏ× ఆధారిత డ్రగ్ డిస్కవరీ, మరియు సస్టైనబుల్ ఫార్మాస్యూటికల్ ప్రాక్టీసులపై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రస్తుత చైర్మన్ ప్రొఫెసర్ కోట మధు మూర్తి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను మెడిసిన్ మరియు అగ్రికల్చర్ రంగాలలో వినియోగించి కొత్త డ్రగ్స్ కనిపెట్టే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం నిపుణులుగా మాత్రమే కాకుండా, సమాజానికి మేలు చేసే 'గ్లోబల్ హ్యూమనిస్ట్స్'గా ఎదగాలని, తద్వారా ఔషధ రంగంలో చేసే ఆవిష్కరణలు సామాన్యులకు అందుబాటులో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రంగంలో వస్తున్న మార్పులు మరియు ఇన్నోవేషన్స్?పై ప్రసంగిస్తూ ఫార్మా రంగంలో కేవలం పాత పద్ధతులకు పరిమితం కాకుండా, ఆధునిక ఆవిష్కరణలు మరియు పరిశోధనలు పిల్లర్లుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. భారతీయ ఫార్మాకోపియా (ఐ పి 2026) వంటి నూతన ప్రమాణాలను అందిపుచ్చుకుంటూ, ప్రపంచ స్థాయి నాణ్యత కలిగిన మందుల తయారీపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సదస్సులో మొత్తం 1500 మంది ప్రతినిధులు -- మేధావులు, పండితులు, విద్యార్థులు --దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ విద్యాసంస్థల నుండి పాల్గొని ఓరల్ మరియు ఈ పోస్టర్ ప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగినది. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో కీనోట్ లెక్చర్లు, ప్యానెల్ చర్చలు, టెక్నికల్ సెషన్లు నిర్వహించబడతాయి. నానోటెక్నాలజీ ఆధారిత ఔషధ రూపకల్పన, వ్యక్తిగత వైద్యం, నియంత్రణ సవాళ్లు, డిజిటల్ ట్రాన్స్?ఫార్మేషన్ ఇన్ ఫార్మసీ ఎడ్యుకేషన్ వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. అదనంగా, పోస్టర్ ప్రెజెంటేషన్లు మరియు వర్క్?షాప్?ల ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించే వేదికగా ఈ కాన్ఫరెన్స్ నిలవబోతుందని, మరియు అంతర్జాతీయ స్థాయి వక్తలు, విశిష్ట అతిథులు, మరియు విస్తృత స్థాయి ప్రతినిధుల హాజరుతో, ఇన్నోవేట్ ఫార్మా 2026 సదస్సు, చిప్స్ సంస్థ యొక్క అకాడమిక్ ప్రతిభ, పరిశోధనలో నూతనత, మరియు ఆరోగ్య రంగంలో గ్లోబల్ సహకారం పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తోంది అని ప్రిన్సిపల్ డా విద్యాధర ఈ సందర్భంగా తెలిపారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి శాశ్వత నివాసంకు ప్రభుత్వం కృషి

**మంత్రి నాదెండ్ల**

**తెనాలి, మేజర్ న్యూస్ :** పేదలకు సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పిఎంఏవై 2.0 పథకం క్రింద మంజూరైన గృహ లబ్ధిదారులు ఒక్కొక్కరికీ రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయ మంజూరు పత్రాలను ఆయన గురువారం అందించారు. స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో 390 మంది లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 పథకం ద్వారా నగర ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి కుటుంబానికి భద్రమైన, శాశ్వత నివాసం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణంతో పాటు లబ్ధిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన వారికి చేరే విధంగా పారదర్శకతతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి అయ్యే సరికి అన్ని రకాల మౌలిక సదుపాయాలను కూడా పూర్తిగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు



- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం
- లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈమేరకు నగరంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్) లో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నగరంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్) లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి అదే ప్రాంగణంలో లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్ కార్యక్రమం నిర్వహించనున్నారు. సింగర్ రేవంత్ బృంద సభ్యులు ఆలపించనున్న పలు సినీ గీతాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నాయి.

## పలు సేవా, అన్నదాన కార్యక్రమాలు...

మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం పలు సేవా,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు చినకాకాని ఫైన్ ఆశ్రమం లో టీడీపీ నాయకులు పల్నాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా మంగళగిరి శివాలయం లో టీడీపీ నాయకులు గోసాల రాఘవ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 8:30 గంటలకు మంగళగిరి భోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం లో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. 9 గంటలకు టీడీపీ నాయకులు తాడిబోయిన మహేష్ యాదవ్ సహకారం తో ఎంఎస్ ఎస్ భవన్ వద్ద చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ, క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. 9 గంటలకు నవులూరు పాత వాటర్ ట్యాంక్ సెంటర్ లో టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు ఆధ్వర్యంలో 43 కేజీల కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. 10 గంటలకు పాత మంగళగిరి జీఆర్ స్కూల్ వద్ద టీడీపీ నాయకులు వాకా మాధవరావు ఆధ్వర్యంలో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. 11:00 గంటలకు టిప్పర్ల బజార్ సంజీవని హాస్పిటల్ వద్ద టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. 11:30 గంటలకు ఉండవల్లి చిగురు ఆశ్రమంలో అనాధ పిల్లలు బుక్స్,ఫ్రూట్స్ తో పాటు అన్నదాన కార్యక్రమం టీడీపీ నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మంగళగిరి టిడ్కో టీడీపీ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు యర్రబాలెం పరిధి మేయర్స్ హోమ్ లో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం, ఉండవల్లి సెంటర్ నందు టీడీపీ నాయకులు లింగంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం, దేవిధాం సిల్వర్స్ చల్ల నాగరాజు ఆధ్వర్యంలో మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం వద్ద 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం, పాత మంగళగిరి శ్రీ చైతన్య వృద్ధాశ్రమం నందు టీడీపీ నాయకులు షేక్ సుభాని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం 1గంటలకు నవులూరు షారోను ఆశ్రమం లో టీడీపీ నాయకులు తిరువీధుల సతీష్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు కాజ అమోదిని అనాధ పిల్లల ఆశ్రమం లో టీడీపీ నాయకులు పల్నాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అల్పాహారం అందజేయు కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు నవులూరు పాత వాటర్ ట్యాంక్ సెంటర్ లో టీడీపీ నాయకులు కొల్లి వెంకటరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు.



## అంజిరెడ్డికు నివాళు అర్పించిన పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ

పొన్నూరు, మేజర్ న్యూస్: నంబూరు గ్రామానికి చెందిన ప్రధానోపాధ్యాయులు తియ్యగూరు అంజిరెడ్డి మరణించిన వార్త తెలిసి పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ ఆయన పార్ధవా దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి తన ప్రగాఢ సానుభూతి తీయపరిచారు. అంబటి. మురళి కృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా యూటీఎఫ్ నిర్మాణంలో కీలక పాత్ర వహించి రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల హక్కుల కోసం ప్రభుత్వాలతో పోరాటాలు చేసిన నాయకుడు,నంబూరు గ్రామంలో పుట్టి నంబూరు గ్రామ హైస్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేసినటు వంటి తియ్యగూర. అంజిరెడ్డి మరణించడం ఉపాధ్యాయులకు, విద్యా వ్యవస్థకు సమాజానికి మరి ముఖ్యంగా నంబూరు గ్రామ ప్రజలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ నాయకులు మాజీ శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తాడేపల్లి, మేజర్ న్యూస్ : తాడేపల్లి గ్రామం లోని ముగ్గురు రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తికి గాయాలయ్యాయి మంగళగిరి వైపు నుండి వస్తున్న ఆటో విజయవాడ వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టినది దీనితో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. సకాలంలో స్పందించిన స్థానికులు గాయపడిన వ్యక్తిని విజయవాడ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

## పొన్నూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థి ప్రతిభ



పొన్నూరు, మేజర్ న్యూస్: పొన్నూరు పట్టణం యానాదికాలని లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నాలుగో వ తరగతి చదువుతున్న విద్యార్థి జై. కేతనం చి.పి. దేవిష్ లు గుంటూరు విభ వారు నిర్వహించిన జోనల్ ఇంగ్లీష్ స్పెల్ బీ పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొందారని పాఠశాల హెచ్?ం తిరుపతమ్మ తెలిపారు. ఈనెల 31 వ తారీకు విజయవాడలో జరగబోయే స్టేట్ స్పెల్ బీ ఓటికు ఎన్నికైనట్లు ఆమె అన్నారు. విద్యార్థికు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నీలోఫర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

తాడేపల్లి , మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం తాడేపల్లి ల నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల్య దశ నుండి అంటరానితనానికి గురై ఎన్నో అవమానాలు పొంది ఉన్నత చదువులు చదివి అనగారిన వర్గాల ఉన్నతికి కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసరావు కె మేరీ ఫిరోజ్ ఖాన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రుటి లో తప్పిన పెను ప్రమాదం

తాడేపల్లి. మేజర్ న్యూస్: పట్టణంలోని బోటి యార్డ్ సమీపంలో మినీ లారీ శుక్రవారం షాపుపై ఓ పేదరాలి ఇంటిపై దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో షాపులో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆస్తి నష్టం ఎలక్షన్ లోనే ఉండవచ్చునని స్థానికులు తెలిపారు తాడేపల్లి పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని విచారణ నిర్వహిస్తున్నారు.

## విద్యార్థులు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి

తాడేపల్లి, మేజర్ న్యూస్ : పిల్లల పండుగ బాలోత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు బాలోత్సవ రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళి కృష్ణ వాలంటీర్లను అభినందించారు స్థానిక వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంటిఎంసి బాలోత్సవం విజయవంతం కావటానికి ప్రధానమైన కృషి వాలంటీర్లదేనని చెప్పారు. విద్యార్థులే భావి భారత పౌరులని చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఆటపాటల్లో రాణించాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసాక్ న్యూటన్ పి విజయ పుష్పవతి అంబేద్కర్ ఎస్కే బాజీ వెంకటేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో విద్యార్థిని మృతి

తాడేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని కుంచనపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని సుమయ (18) మృతి చెందినది. మచిలీపట్నం కు చెందిన సుమయ నీరుకొండ ఎస?ర?ం యూనివర్శిటీలో బి బి ఏ మొదటి సంవత్సరం చదువుతున్నది. కాలేజీకి వెళ్లి పరీక్ష రాసిన అనంతరం స్నేహితుని ద్విచక్ర వాహనంపై వస్తుండగా జాతీయ రహదారిపై మద్రాస్ కాల్వ బ్రిడ్జి పైకి రాగానే లారీని ద్విచక్ర వాహనం దాటే క్రమంలో లారీకి తగిలింది. దీనితో బైక్ వెనుక నున్న సుమయ కింద పడటం తలపైకి లారీ టైర్ ఎక్కటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినది. బైకు నడుపుతున్న విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్నా తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.




## తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల పట్ల బిడ్డలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, వారిని ప్రేమగా చూసుకోవాలని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు.గురువారం జన చైతన్య సమితి ఆధ్వర్యంలో సిస్టర్ వాడపల్లి హాని జన్మదిన సందర్భంగా లోని ఆదరణ వృద్ధుల అనాధ శరణాలయంలో గురువారం హని తల్లిదండ్రులు రాధమ్మ, వెంకటేశ్వర్లు సహకారంతో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని, వృద్ధులతో ప్రేమగా మాట్లాడితే వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు.. కార్యక్రమంలో కళ్యాణి వృద్ధులతో కలసి కేకు కట్ చేయించి అందరికి తినిపించారు. అనంతరం వృద్ధులకు వారు స్వయంగా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, ఆశ్రయం నిర్వాహకులు ఉన్నారు.



## వెల్దుర్తి ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

వెల్దుర్తి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పనులకు మొత్తం రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్టీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సిమెంట్ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ రోడ్లు పూర్తయితే కాలనీ ప్రజలకు రోజువారీ జీవనంలో మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

తాడేపల్లి, మేజర్ న్యూస్ : డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తూరు ఏరియాలో మహాసభ కోసం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి జొన్న శివశంకర్ మోదుగుల శ్రీనివాసరెడ్డి దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి బొజ్జ సుబ్బారావు యోహాను గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవానుడి దేవాలయానికి స్థలం కేటాయించాలి



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని వినుకొండ పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంగీలు విశ్వకర్మ భగవానుడి దేవాలయం నిర్మించుకున్న స్థలం కేటాయించాలని మండల తాసిల్దార్ సురేష్ కలిసి వినతిపత్రం అందించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వీరాచారి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు అంటే విశ్వాన్ని సృష్టించిన సృష్టికర్త అని ఈయనకు పది చేతులు ఉన్నాయి. కుడివైపున ఐదు చేతుల్లో కుద్దాలం, కరణి, వాప్య, యంత్రం, కమండలం అనే పని ముట్లు ఎడమవైపున ఉన్న ఐదు చేతుల్లో మేరుపు, టంకం, స్వను, భూష, వహ్మి అనే ఉపకరణాలు ఉన్నట్లు వాయు పురాణ భూఖండంలో వర్ణించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతని విశ్వకర్మ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రోణాదుల మల్లికార్జున చారి టైలర్ వెంకటాచారి టైలర్ నాగేశ్వరరావు పత్తిపాటి నాగ చారి నాగలింగాచారి తదితరులు పాల్గొన్నారు.



నా పేరు టైలర్ వెంకటాచారి నేను వినుకొండ నివాసిని మేము విశ్వకర్మ భగవానుడి దేవాలయం నిర్మించుకొనుటకు ఎమ్మార్వో ని కలిసి స్థలం కేటాయించమని కోరాము ఎమ్మార్వో దీనిని పరిశీలిస్తామని చెప్పి మాకు మాట ఇచ్చు ఉన్నారు అదేవిధంగా కూడా విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ భగవానుడు నిమిత్తం కూటమి ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తర్వాత విశ్వబ్రాహ్మణులకు స్థలం కేటాయిస్తామని చెప్పటం మాకు చానా సంతోషంగా ఉందని తెలియజేస్తున్నాము

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: సీఐ సాంబశివరావు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు సంకల్పం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనట్లు త్రి టౌన్ సీఐ సాంబశివరావు తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన?ర? కళాశాలలో సంకల్పం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అన్న విధాల అనర్థాలను వివరించి, సరైన దిశలో నడిపించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైనవారిని గుర్తించి, వారిని డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్లకు పంపించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవలి కాలంలో కొంతమంది విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతూ భవిష్యత్ అంధకారంగా మార్చుకుంటున్నారని అన్నారు. మత్తులో కేసుల్లో కూడా ఇరుక్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలకు బానిసలైనవారిని గుర్తించి డ్రగ్ డీ అడిక్షన్ సెంటర్లకు పంపించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలను విసర్జిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ కళాశాల అధ్యాపకులు, ఎస?లు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ లో ఏ.ఎన్.యూ సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ ప్రారంభం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పే స్థాయికి క్రీడాకారులు ఎదగాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా కింద మెరుగైన అవకాశాలు లభిస్తాయని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ సాఫ్ట్ బాల్ (మెన్) టోర్నమెంట్ పోటీలు గురువారం నాడు స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, స్వయంగా బ్యాటింగ్ చేసి టోర్నమెంట్?ను అధికారికంగా ప్రారంభించారు. శారీరక, మానసిక ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయని, విద్యార్థులు క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పోటీ తత్వం అలవర్చుకుంటారని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. తొలిరోజు జరిగిన పోటీల్లో వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ నైపుణ్యంతో అలరించారు. ఈ టోర్నమెంట్?లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేయనున్నట్లు సెలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఎంపికైన వారు త్వరలో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్?లో యూనివర్సిటీ తరపున పాల్గొనే అవకాశం పొందుతారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు,కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు డా. పి. గౌరీ శంకర్, డా. ఎమ్. శివరామకృష్ణ, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఏ యెన్ యూ సెలక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పని చేయాలి

**- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా వివిధ ముఖ్య కూడళ్ళు, ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు తదితర చోట్ల ఏర్పాటు చేసిన 14వేల సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సిసిటివి ప్రాజెక్టు, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడేందుకు ముఖ్యంగా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ట్రాఫిక్ ఉల్లంఘనలు తదితరం అందుపు చేసేందుకు సిసిటివి కెమెరాలను రియల్ టైం గవర్నెన్స్ కేంద్రంతో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఎం.టి.ఎం.సి అదనపు కమిషనర్ హేమ మాలిని తదితరులు పాల్గొన్నారు.





## వైవి సుబ్బారెడ్డిని కలిసిన చిట్టా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రముఖ న్యాయవాది, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్, వైయస్సార్ సిపి,మీడియా ప్యానెలిస్ట్ చిట్టా విజయభాస్కరరెడ్డి గురువారం ఉమ్మడి గుంటూరు,ప్రకాశం జిల్లా ల రీజనల్ కోఆర్డినేటర్,రాజ్యసభ సభ్యులు,మాజీ టీటీడీ చైర్మన్, వై.వి. సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకం గా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ పరిస్థితులను ఆయనకు వివరించారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చిట్టా తో పాటు సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, పార్టీ నాయకులు గంగదాసు శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తాడేపల్లి పట్టణానికి చెందిన మందాసు శశిధర్ చదువు నిమిత్తం రామ్ చారిపుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు బుధవారం ఆ విద్యార్థికి పదివేల రూపాయలు మరో దాత పలగాని శివాజీ 10000 రూపాయలు చెక్కు రూపంలో అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థి తల్లి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు కంచర్ల కాశయ్య లచ్చి తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 25 వేల విరాళం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఎంపిటిసి పరిధిలోని చిర్రావూరు గ్రామానికి చెందిన కూరపాటి ప్రసాద్కు తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండలం మాది అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ టిడిపి గ్రామ అధ్యక్షులు కాసర గడ్డ శ్రీను ద్వారా విషయం తెలుసుకొని రూ. 25వేల నగదును మక్కపాటి ఏసు ప్రసాద్ పదివేల రూపాయలు నగదు ను సోమవారం రాత్రి బాధితుడి ఇంటికి వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా బాధితుడు ప్రసాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుధ్య పనులు ఇన్స్పెక్టర్లు భాధ్యతగా పర్యవేక్షించాలి

**- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: గుంటూరు నగరంలో పారిశుధ్య పనులను సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు భాధ్యతగా పర్యవేక్షణ చేయాలని, ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాల్సిందేనని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం జిటి రోడ్, శ్రీనివాసరావుపేట, శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మైక్రో ప్యాకెట్స్ వారీగా పారిశుధ్య పనులు పిన్ పాయింట్ గా జరగాలన్నారు. పారిశుధ్య కార్మికులు, కార్యదర్శుల హాజరు ఉదయం 6 గంటలకు తమకు అందించాలని, త్వరలో హాజరు తప్పనిసరిగా ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మెయిన్ రోడ్లను ట్రాఫిక్ సమస్య లేకుండా ఉదయం 7 గంటలలోపే శుభ్రం చేయాలన్నారు. ఇళ్ల నుండే తడిపొడిగా వ్యర్థాలు విభజన జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. రోడ్లు లేదా డ్రైన్లలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి, వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. పర్యటనలో ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు తమ పాఠశాల నుండి ఇరువురు విద్యార్థులు ఎన్నికైనట్లు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు భీమిరెడ్డి తాతి రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల అధ్యాపక బృందం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇళ్ల స్థలాల కోసం విరివిగా దరఖాస్తులు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు తమకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది ఇళ్ల స్థలాల కోసం విరివిగా దరఖాస్తులు వస్తున్నాయి ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి నాగలి నాగేశ్వరావు బొబ్బిలి రామారావు కొట్టి కరుణాకర్ ఎస్.కె భాషా లక్ష్మణ్ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించవలసిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. అతి తక్కువ వేతనాలు కు పనిచేస్తున్నప్పటికీ సకాలంలో చెల్లించకపోవడం పట్ల తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ప్రకాష్ నగర్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు తోట కృష్ణకుమారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కె మరియమ్మ బాలకోటమ్మ రత్నకుమారి రాజేశ్వరి గ్రేస్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సిమెంట్ కార్మికుల దీక్షలు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** సిమెంట్ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు శనివారం నాటికి 361 రోజుకు చేరాయి న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ఈ దీక్షలు కొనసాగిస్తున్నారు. దీక్షలలో మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో రమాదేవి సారమ్మ శివకుమారి రమణమ్మ నాగమల్లేశ్వరి దీక్షలో కూర్చున్నారు. సి యు నాయకులు వెంకటయ్య స్టీవెన్ నాగేశ్వరావు దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య గురవయ్య నాగేశ్వరావు అంకయ్య ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడులు పై అవగాహన సదస్సు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఐదు మంది బాలికల్లో ఒకరు వేధింపులకు గురవుతున్నారని 10 నిమిషాలకు ఒక బాలిక హింసకు అయిపోవడం ఆందోళన కలిగించే విషయమని గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు సిస్టర్ విద్య ఆందోళన వ్యక్తం చేశారు ఉండవల్లి ఎంపీపీ స్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు బాలికలపై లైంగిక దాడులు గణనీయంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి వారిపై చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో అత్తోట పోతురాజు కె అనూష ఏ నాగమణి పి అనిల్ బాబు జగ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పుస్తకాల వితరణ

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అంబటి దక్షిణామూర్తి విశాలాక్షి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఏ రవికుమార్ గురువారం పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భీమిరెడ్డి కాకి రెడ్డి ఆయనకు కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పుస్తక లను చదివే అలవాటు అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సలహానిచ్చారు.

## కాలనీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** తాడేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుంచనపల్లి దళిత వాడలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని స్థానిక ప్రజలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను కోరారు. తమ ప్రాంతంలో చెత్త ఎక్కడికి అక్కడ నిలిచిపోయి దోమలు పగిలిపోతున్నాయని దుర్గంధం ఎదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు పరిశీలించడానికి వచ్చిన డిప్యూటీ కమిషన్ బి శ్రీకాంత్ పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచుతామని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు సమీక్షిస్తామని వారికి హామీని ఇచ్చారు.

## 4000 మందికి అన్నదానం

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** కార్తిక వన సమారాధన సందర్భంగా తాడేపల్లి కి చెందిన కళ్లెం రత్తారెడ్డి తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో 4,000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళ్లెం రామిరెడ్డి సాంబిరెడ్డి వెంకటరెడ్డి సుబ్బారెడ్డి రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా శివశక్తి సేవలు అందిస్తుంది అన్న చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** ముస్లిం మైనారిటీ విద్యార్థినీలకు స్కాలర్షిప్లు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే నజీర్ రాజకీయాలకతీతంగా తాము శివశక్తి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. యువ నేత,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వినుకొండ పట్టణంలోని షాదీ ఖానాలో ముస్లిం పేద విద్యార్థినిలకు స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పాల్గొని స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ 1998లో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ తోనే ప్రారంభించడం జరిగిందన్నారు. 26 ఏళ్లగా ఫౌండేషన్ నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముస్లిం విద్యార్థినీలకు ఫౌండేషన్ నుండి స్కాలర్షిప్లు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఉపకార వేతనాలు అందుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, అనేక ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని వివరించారు. మీరందరూ విద్యలో ఉన్నత ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయిలో స్థిరపడి పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వినుకొండ ముస్లిం సోదరులు రాజకీయాల్లో తనకెంతో సహాయ సహకారాలు అందించారని వారికి రుణపడి ఉన్నానని తెలిపారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకం చేపడతానని, 210 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న స్కాలర్షిప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ 26 ఏళ్లగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవీ ఆంజనేయులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు మరువలేరన్నారు. ముస్లిం విద్యార్థినీలకు ఫౌండేషన్ నుండి స్కాలర్షిప్లు అందించడం అభినందనీయమన్నారు. నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ ఇ సి లో జాయింట్ రీసెర్చ్ అండ్ అకాడమిక్ పై ఇంటర్నేషనల్ కొలాబరేషన్ రౌండ్ టేబుల్ సమావేశం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ లో ఉమ్మడి పరిశోధన మరియు విద్యా కార్యక్రమాలపై అంత ర్జాతీయ సహకార రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రపంచ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడం లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుం దని కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలిపారు. ఈ సెషన్కు మలేషియాలోని కర్టిన్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ మరియు అధిపతి డాక్టర్ ఎం. మోహన్ రెడ్డి రిసోర్స్ పర్సన్గా హాజరయ్యారు. అంతర్జాతీయ అనుభవం మరియు పీహెచ్.డి. ఎం.టెక్ (ఐఐటీ ఖరగ్పూర్),సెంగ్ (భారతదేశం) మరియు ఫ్ హెచ్ ఈ ఎ (యూకే) వంటి ప్రొఫెష నల్ అక్రిడిటేషన్లతో నిష్ణాతుడైన విద్యావేత్త డాక్టర్ మోహన్ రెడ్డి స్థిరమైన అంతర్జా తీయ పరిశోధన సహకారాలను నిర్మించడంపై విలు వైన అంతర్దృష్టులను పంచుకున్నారు. సంస్థా గత బలాలను సమలేఖనం చేయడం, సాధార ణ పరిశోధన ఆసక్తులను గుర్తించడం మరియు ప్రభావవంతమైన ఫలితాల కోసం ప్రపంచ నిధుల అవకాశాలను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. తన ప్రసంగంలో డాక్టర్ మోహన్ రెడ్డి పరిశోధనా పండితుల ఉమ్మడి పర్యవేక్షణ, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, సహకార పాఠ్యాంశాల రూప కల్పన మరియు పరిశ్రమ ఆధారిత పరిశోధన ప్రాజెక్టులను ప్రోత్సహిం చడంలో ప్రముఖ ప్రపంచ విశ్వవిద్యాలయాలు అనుసరించే ఉత్తమ పద్ధతులను వివరించారు. విద్యార్థుల చలనశీలత, ఇంటర్న్ షిప్లు మరియు ప్రపంచ ఉపాధిని పెంచే ఉమ్మడి డిగ్రీ లేదా సర్టిఫికేషన్ కార్యక్రమాల అవకాశాలను తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ



ఉన్నత విద్యలో అంతర్జాతీయ సహకారం కోసం మార్గాలను అన్వేషించడం ఈ సమావేశం లక్ష్యం. ఉమ్మడి పరిశోధన కార్యక్ర మాలు, విద్యా మార్పిడి కార్యక్రమాలు, సహ కార ప్రచురణలు మరియు అధ్యాపకులు మరియు విద్యార్థుల కోసం సామర్థ్య నిర్మాణంపై బలమైన దృష్టి సారించింది అని తెలిపారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆవిష్కరణ, బహుళ విభాగ పరిశోధన మరియు ప్రపంచ విద్యా నిశ్చి తార్థాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది అని తెలిపారు.సంభావ్య అవగాహన ఒప్పందాలు (ఎం ఓయూ లు), సహకార పరిశోధన ప్రతిపాదనలు, అధిక-ప్రభావిత జర్నల్స్ లో సహ రచయితగా ప్రచురణలు మరియు అంతర్జాతీయ సమావేశాలు మరియు వర్క్ షాప్లలో పాల్గొనడంపై చర్చలు దృష్టి సారించా యి. ఈ సంభాషణ ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు పరస్పరం ప్రయోజన కర మైన విద్యా మార్గాలను గుర్తించడానికి ఒక వేదికను అందించిందని కళాశాల సెక్రటరీ మిట్ట పల్లి రమేష్ బాబు తెలిపారు. ఈ సమావేశము నందు డీన్లు మరియు అన్ని ఇంజనీరింగ్ విభా గాల హెఛ్ఓడి లు రౌండ్ టేబుల్ చర్చలలో చురుకుగా పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రాణవాయువు ఓటు హక్కు

- లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు డా.జయప్రకాష్ నారాయణ
- కె.ఎల్.యూలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రాణవాయువు ఓటు హక్కు అని లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు డా.జయప్రకాష్ నారాయణ అన్నారు. గురువారం వడ్డేశ్వరం కె.ఎల్.యూనివర్సిటీ లో బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం అధ్వర్యంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ... సమాజంలో వ్యవస్థాగతమైన మార్పులే అభివృద్ధికి దిక్సూచి అని, మనుషుల ఆలోచనలలో మార్పు మాత్రమే నవ శకానికి నాంది అన్నారు. ప్రతి అంశానికి రాజకీయ వ్యవస్థను నిందించడం సరికాదనీ, రాజకీయ నాయకులు కూడా ప్రజలలో భాగమేనని అన్నారు.కాబట్టి వ్యకి ఆలోచనా సరళి విశాలమైతే తప్ప వ్యవస్థలో మార్పు సాధ్యం కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు అనేది ఓటుతో మాత్రమే సాధ్యం అన్నారు.తాత్కాలికమైన తాయిలాలకు ఆశపడి ఓటు అనే ఆయుధాన్ని దుర్వినియోగ పరచడం మనలను మనం మోసం చేసుకోవడమే కాదు, మన భవిష్యత్తరాలను కూడా మోసం చేయడమేనన్నారు. ప్రజలందరూ అందునా ముఖ్యంగా యువతరం ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఏ విధంగా మూలాధారమో సమాజానికి తెలియజేయాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఎం హెచ్ ఎస్ డీన్.డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ... కులము,మతము,డబ్బు,ప్రాంతము,భాష వంటి ఆకర్షణలకు లోను కాకుండా భావి సమాజాన్ని ఓటు ద్వారా మనమే నిర్మించుకోవాలని అన్నారు. సమాజం నాకేమిచ్చింది అని కాకుండా సమాజానికి నేనేమిచ్చాను అనే ఆలోచనా ధోరణి ప్రతి వ్యక్తి పెంచుకుంటే లోకంలో హెచ్చు తగ్గులు తగ్గుముఖం



పడతాయన్నారు. బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం అధిపతి డాక్టర్. కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఓటు అనేది కేవలం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు మాత్రమే కాదనీ, అర్హులైన ప్రతి ఓటరు దానిని బాధ్యతగా భావించాలన్నారు. రీకాల్ విధానం లేని ఐదేళ్ళ పాలకులను ఎన్నుకోవడానికి ఉపయోగపడే సాధనంగా “ఓటు” ను అర్థం చేసుకోవాలన్నారు. సమాజం రూపురేఖలు కొంతైనా మారాలంటే సరైన పాలకులను ఎన్నుకోవడం మన కర్తవ్యం గా భావించి ఓటు వేసినప్పుడే అది సాధ్యమౌతుందన్నారు. అంతకు ముందు బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విద్యార్థులు కులము,మతము,భాష వంటి వివిధరకాల వైషమ్యాలతో మనుషులు విడిపోకుండా మనమందరము సమైక్యంగా వున్నప్పుడే సమాజం సుఖ శాంతులతో వర్ధిల్లుతుందనే అంశంతో ప్రదర్శించిన స్కిట్టు ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. సమావేశ మందిరంలో “ఓటు“ ప్రాధ్యాన్యాన్ని వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులు ప్ల కార్డులు ప్రదర్శించారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.పార్థ సారధి వర్మ, ప్రో-వైస్-చాన్సలర్లు డా. ఏ.వి.ఎస్. ప్రసాద్, డా.కె.రాజశేఖర్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డా.కె.సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సమావేశం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఆర్.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 29 న జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, సెమినార్స్‌ను జయప్రదం చేయండి

ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్ లక్ష్మణరావు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జనవరి 30,31, ఫిబ్రవరి 1న గుంటూరులోని టి.టి.డి కళ్యాణ మండపంలో జరిగే ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా జనవరి 29 నుండి జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, వివిధ అంశాలపై సెమినార్స్, సాంస్కృతిక? కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్ లక్ష్మణరావు కోరారు. గురువారం బ్రాడిపేటలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 1 వరకు గుంటూరులో నగరంలోని టి.టి.డి కళ్యాణ మండపంలో ఎ.ఐ.కె.యస్. జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా జనవరి 29 నుండి ఫిబ్రవరి 1 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, సెమినార్లు,సాంస్కృతిక? కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎగ్జిబిషన్?లో వ్యవసాయ రంగానికి సంబంధించి సుమారు 100 వరకు స్టాల్స్ వుంటాయన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన పరిశోధనలు, నూతన వ్యవసాయ పరికరాలు, విధానాలు, వ్యవసాయ సమస్యల పరిష్కారాలు, పత్యామ్నాయలతో కూడినవి స్టాల్స్?లో వుంటాయన్నారు. వీటితో పాటు ప్రజాశక్తి వారు 50వేల రకాల పుస్తకాలు ప్రదర్శించబడతాయన్నారు. అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక వారిచే సైన్స్ పరిశోధన పరికాల ప్రదర్శన, మ్యాజిక్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వీటితో పాటు ప్రతిరోజు వ్యవసాయ రంగానికి సంబంధించిన ఒక అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని, అనంతరం కళాకారులచే అనేక సాంస్కృతిక? కార్యక్రమాలు జరుగుతాయని, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజానీకం ఈకార్యక్రమాలను వీక్షించి జయప్రదం చేయాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక కార్మిక?, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించగా వెనక్కి తగ్గిన కేంద్ర ప్రభుత్వం మళ్ళి వాటిని దొడ్డి దారిన పార్లమెంట్?లో వ్యవసాయానికి సంబంధించి 10 రకాల నూతన చట్టాలను తీసుకువచ్చిందన్నారు. జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతాంగ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన 10 చట్టాలు రైతులకు ఉరితాళ్ళు లాగా మారాయని వారు వెల్లడించారు. ఈ వ్యవసాయ చట్టాలపై 4రోజులు పాటు జరిగే సెమినార్స్?లో రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్?కుమార్, ఎ.ఐ.కె.యస్. జాతీయ సమావేశాల ఆహ్వాన సంఘం నాయకులు ఈమని అప్పారావు, వివికె సురేష్, ఎమ్.ఎ.చిష్టి, ఎస్.పద్మ, ఎస్.కె. సమీర్, ఎమ్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కుంకుమార్చన పూజ, అభిషేకాలు

– పూజ కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ ఎమ్మెల్యే చదలవాడ



దాచేపల్లి, మేజర్ న్యూస్.: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని చినకొదమగుండ్ల గ్రామం లో బుధవారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కుంకుమార్చన పూజ, అభిషేకాలు భజన కన్నుల పండువగా జరిగింది.గోరిమెళ్ళ సాంబశివరావు గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చన పూజ, అభిషేకాల భజన కార్యక్రమానికి నర్సారావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు హాజరై అమ్మవారికి అభిషేకాలు, పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి మాలధారణ స్వాములందరికి ఆ అమ్మవారి దీవెనలతో స్వాములందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా పసుపు,కుంకుమ,గంధం అదేవిధంగా హవిస్సు (నెయ్యి) తో అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సాంబశివరావు గురుస్వామి ధర్మపత్ని సౌజన్య, పెనుగంచిప్రోలు దేవస్థాన అర్చకులు జి.శ్రీనివాసరావు,జి.గోపి, అమ్మవారి మాలధారణ ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు తోక కృష్ణ స్వామి, పూజారులు అప్పయ్య స్వామి,పున్నారావు,జంగిలి అప్పారావు, అమ్మవారి మాలధారణ ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అన్నం సైదులు స్వామి, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## మహానటి సావిత్రి కి ఘన నివాళి

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మహానటి సావిత్రి తెలుగు సినీ రంగంలో అత్యంత ప్రతిభావంతమైన నటీమణులు ఒకరని రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు ఎర్రం శెట్టి అంజిబాబు అన్నారు సావిత్రి 90వ జయంతి సందర్భంగా తాడేపల్లి ప్రజా కాపునాడు కార్యాలయంలో శనివారం నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సావిత్రి నటిన ప్రతిపా అభినయం ఇప్పటికీ పూర్తిగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పుల్లెల భాస్కరరావు పూడి రమణ పెండ్యాల వెంకటరమణ తాడికొండ నాగు అడపా నరేష్ నక్క నవీన్ రాజా తదితరులు పాల్గొన్నారు

## 2000 మందికి అన్నదాన కార్యక్రమం

తాడేపల్లి, మేజర్ న్యూస్ : మంగళగిరి ఎమ్మెల్యే విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రాతూరు గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హోసన్న మినిస్ట్రీస్ వారు సువార్త సభ నిర్వహిస్తుండగా అక్కడికి వచ్చిన వారికి తన సొంత ఖర్చులతో భోజన సదుపాయాలు కల్పించారు ఈ సందర్భంగా మినిస్ట్రీస్ పాస్టర్ రమేష్ ఆయనకు ధన్యవాదాలు తెలిపే తెలిపారు ఈ కార్యక్రమంలో కోగంటి ప్రసాద్ మొవ్వ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భూసారంపై రైతులకు అవగాహన

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని కేసానుపల్లి గ్రామం లో గ్రామ సచివాలయం నందు వ్యవసాయ అధికారులు భూమి ఆరోగ్యం , భూసారం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయ పరిశోధన కేంద్రం, జంగమహేశ్వరపురం శాస్త్రవేత్త శ్రీ సైదా నాయక్ మాట్లాడుతూ మట్టి నమూనా తీసే పద్ధతిని వివరించారు. అదేవిధంగా రైతులు సేంద్రీయ కర్బనము ప్రాముఖ్యతను వివరించి, రైతులు తమ భూములలో సేంద్రీయ కర్బనమును పెంచుకొనే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి యం. అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని తెలిపారు. అలాగే జీవన ఎరువులు వాడకం వలన రసాయన ఎరువుల వాడకం 20% తగ్గుతుందని చెలియచేశారు.మండల వ్యవసాయ అధికారి, దాచేపల్లి కె .వెంకటేశ్ రబీ పంట నమోదు పై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. అవగాహన కార్యక్రమం లో జిల్లా శిక్షణ కేంద్రం విస్తరణ అధికారి కరీమున్, గ్రామ ఉద్యాన సహాయకులు , గ్రామ నాయకులు నెల్లూరు రామ కోటయ్య ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఓ వెంకటేష్

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా మంగళవారం పరిశీలించారు .పేదలకు అందుతున్న సహాయక చర్యలపై తాసిల్దార్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కేంద్రాల్లో ఉన్న వారందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో ఆహారం అందించాలని తాసిల్దార్ డి సీతారామయ్యను కోరారు.

## జోరు వానలోను కార్మికుల దీక్షలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** జోరుగా వాన కురుస్తున్నప్పటికీ సిమెంట్ కార్మికులు పట్టుదలతో దీక్షలు కొనసాగించారు అల్పపీడనం ప్రభావంతో గురువారం తెల్లవారు జామున్ నుంచే వర్షాలు కురుస్తున్నప్పటికీ కార్మికులు దీక్షలు కొనసాగించారు ఈ దీక్షలు గురువారం నాటికి 324 రోజులకు చేరాయి ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కే స్టీవెన్ మాట్లాడుతూ సమస్యను పరిశీలించే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫ్ డి నాగేశ్వరావు రమాదేవి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక గ్రామానికి చెందిన బోనం ప్రభాకర్ రెడ్డికి 234,562 మాలతికి 1,42,000 అల్లు మాధవికి 300,28 రూపాయల చెక్కులను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు పాలెపు వీరేంద్రనాథ్ పఠాన్ జానీ ఖాన్ కోట పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఈనెల 23వ తేదీ గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభలు మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరగనున్నాయని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు మంగళవారం తాడేపల్లి లోని మునిసిపల్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు పారిశుద్ధ్య కార్మికులకు ఇంతవరకు ఇవ్వవలసిన నిత్యావసర వస్తువులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీను వనమా సతీష్ కామాక్షి రాంబాబు లక్ష్మీ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉండవల్లి లో ఉన్న ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ కు చెందిన 15 మంది అగ్నిమాపక సిబ్బందికి సోమవారం అగ్నిమాపక శాఖ డిజిపి వెంకట రమణ ప్రశంస పత్రాలు అందజేశారు నెలరోజులపాటు వీరు కృష్ణా నదిలో నేర్చుకున్నారు ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడటంలో అగ్నిమాపక సిబ్బంది ముందంజలో ఉండాలని కోరారు.

## 26 నుండి పాన్ ఇండియా

# ప్రచార కార్యక్రమం

– కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** బాల కార్మిక వ్యవస్థ నివారణలో భాగంగా పాన్ ఇండియా ప్రచార కార్యక్రమంను ఈ నెల 26వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పెద్ద ఎత్తున అన్ని శాఖలు సమష్టిగ కృషి చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు అరికట్టాలని స్పష్టం చేశారు. రక్షించిన చిన్నారులకు వెంటనే సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ఎదురుగా భౌతికంగా లేదా వర్చువల్ గా హాజరు పరచాలని అనంతరం పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. రక్షించిన పిల్లల భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు నివారణలో భాగంగా చేపడుతున్న పాన్ ఇండియా ప్రచార కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించుటకు తగిన షెడ్యూల్ ను తయారు చేయాలని, తదనుగుణంగా అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని చెప్పారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రి దేవి మాట్లాడుతూ కార్మిక శాఖ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, బాలల సంరక్షణ అధికారి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మారుతి ఫౌండేషన్ అధినేత జంగాల సాంబశివరావు 64 జన్మదిన వేడుకలను గుండి గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టేషనరీ మిఠాయిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిసి సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి దవులూరి శ్రీనివాసరావు మేడికొండ వెంకటేశ్వర్లు చొప్పర బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడికి సత్కారం

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ఉండవల్లి గ్రామానికి చెందిన ప్రజా నాట్యమండలి కళాకారుడు జొన్న రామలింగేశ్వర రావుకు విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ షా అతనిని ఘనంగా సత్కరించారు రచయితగా నేషనల్ అవార్డు నటుడిగా నంది అవార్డు జాతీయ స్థాయి చిన్న సినిమాల పోటీల్లో ఉత్తమ నటుడిగా ఉత్తమ దర్శకుడిగా కళా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ సత్కారం లభించింది.

## సమస్యల పరిశీలనకు పర్యటించిన టిడిపి శ్రేణులు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మంగళగిరి ఎమ్మెల్యే ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పరిశీలనకొచ్చి ప్రజలతో మాట్లాడారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ధారాదాసు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిపోయిన భాస్కర్ ఉయ్యాల శ్రీనివాసరావు వెంకటేష్ నాగులు మీరా విమల్ సంజీవరెడ్డి నిర్మల పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

# పూ రిల్లు అగ్నికి ఆహుతి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక ప్యారి కంపెనీ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరి పాకలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో బాధితులు కత్తి కృష్ణకుమారి కత్తి మైనర్ లు కట్టు బట్టలతో మిగిలారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులన్నీ కాలి బూడిద అయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. మంగళగిరి నుంచి వచ్చిన అగ్నిమాపక శకటం మంటలను ఆర్పి వేసినది. ప్రభుత్వం నుండి బుధవారం నిత్యవసర వస్తువులు అందజేస్తామని తాసిల్దార్ డి సీతారామయ్య తెలిపారు.

## సమస్య పరిష్కరించకపోతే వాహనాలు ఆపుతాం

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** విచ్చల విడిగా తిరుగుతున్న మట్టి ఇసుక కంకర వాహనాలను అదుపు చేయకపోయినట్లయితే వాహనాలను నిలిపివేస్తామని స్థానిక సులకపేట వాసులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. వాహనాలను నిలిపివేస్తామని రోడ్డుకు ఎక్కారు. విచ్చల విడిగా భారీ వాహనాలు తిరగటం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని బాధను వ్యక్తం చేశారు.

## తల్లి తండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ఎం టి ఎం సి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు నెస్లే కంపెనీ వారు 10 లక్షల రూపాయలతో బాలికల టాయిలెట్స్ కోసం ఉచితంగా నాలుగు యూనిట్లను కేటాయించారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకులు ఆరుద్ర భూలక్ష్మి ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ఎం రవి సత్యనారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ స్టడీ మెటీరియల్స్ అందజేత

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన స్టడీ మెటీరియల్స్ ను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి తాతీ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు స్వల్పకరంగా అర్థమయ్యేలా ఈ స్టడీ మెటీరియల్స్ ను రూపొందించారు ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు నాయకులు షేక్ అన్వర్ ఆర్ శ్రీనివాసరావు కె రాంబాబు పి అప్పారావు నాగశేషులు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళ నాయకులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొ కొండూరు గ్రామంలో గల శ్రీ కనకపుట్లమ్మ అమ్మవారి ఆలయంలో తెలుగు మహిళా నాయకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మంగళగిరి నియోజకవర్గం శాసనసభ్యులు నారా లోకేష్ జన్మ దినం నేడే జరుగనున్న నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు పూట్ల దుర్గా మల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళలు ఆలయం వద్దకు చేరుకుని సారే, పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పించి టెంకాయలను కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, నియోజకవర్గం రాష్ట్ర నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చల్లని దీవెనలు అందించాలని, రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలని కోరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆలయ పూజారి పూజలు నిర్వహించగా మహిళలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. . కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆకుల. జయ సత్య, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, మండల.. దేశం పార్టీ అధ్యక్షురాలు కే సం నేని శ్రీ అనిత, తెలుగు మహిళ నాయకులు మంచికలపూడి వైష్ణవి, ఎలమంచిలి పద్మజ, ఉడత లావణ్య, ,సింహాద్రి బేబీ రాణి, గోరంట్ల లావణ్య, ఎద్ద రజిని, రామలక్ష్మీదేవి, దండే జయలక్ష్మి, పినపాడు శ్రీలక్ష్మి, నాగేశ్వరమ్మ, పీ మల్లేశ్వరి, కామేశ్వరి, గ్రామ అధ్యక్షులు ఎం. ధనుంజయ, కొండూరు నరసింహ, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీడీ న్యూస్ లో స్ట్రింగర్ల నియామకానికి అన్ని జిల్లాల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్ల) ఎంపానెల్మెంట్కు నోటిఫికేషన్ విడుదల చేసింది. అనుభవం కలిగిన వార్తా సేకరణ నిపుణుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఎన్ యు (ప్రాంతీయ వార్త విభాగం), డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ.1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.నోటిఫికేషన్ లింక్ వివరాలను https://prasarbharati.gov.in/wp`content/uploads/2026/01/Vijayawada-Stringers – పీడీఎఫ్.లో పంపాలన్నారు.

# స్మార్ట్ కిచెన్ వ్యవస్థను పెట్టాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

## జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) భాగస్వాములు అవుతుందని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈరోజు పాత గుంటూరు లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కళ్యాణి అధ్యక్షతన జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ వ్యవస్థను పెట్టాలనే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలనెలా జీతాలు, బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం. స్వచ్ఛంద సంస్థలకు మాత్రం ముందుగానే పెట్టుబడులు పెట్టి ప్రోత్సహించడం కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు నిరసనమని అన్నారు. పెరుగుతున్న ధరలకు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వల్ల మధ్యాహ్న భోజన వ్యవస్థ ఉద్దేశాలను దెబ్బతీస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన వ్యవస్థ సక్రమంగా లేకపోతే డ్రాప్స్ పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం ప్రమాద భీమా ఇతర సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ఆదుకోవడానికి ఈ ప్రభుత్వాలు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను రాష్ట్రంలోని టిడిపి, వైసిపి రెండు బలపరచడం బాధాకరమని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే ఫిబ్రవరి 12 సమ్మెలో భాగస్వాములు అవుతావని తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కే షమి, కోశాధికారి దేవకుమారి, నాయకులు ద్రాక్షావలి, సుమతి, అరుణ, రాణి, విమల తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుకు వెలుగునిచ్చిన మహనీయుడు గిడుగు

**తెనాలి మేజర్ న్యూస్ :** తెలుగుకు వెలుగునిచ్చిన మహనీయుడని గిడుగు రామ్మూర్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం ఇస్మఫ్ సమావేశ హాల్లో అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ తెలుగు భాషకు దశ, దిశా నిర్దేశించిన భాషా వైతాళికులు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషకు పెను ప్రమాదం పొంచి ఉందనీ, తెలుగు భాషను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దర్శకులు దేవి శెట్టి కృష్ణారావు సూచించారు. మాతృభాష తీయ్యదనం, తెలుగు భాషలో ఉన్న సొగసులు, పద్య నాటికలు, భాష ప్రక్రియలు, అష్టావధానాలు మరే భాషలోనూ లేవని, మాతృభాషలో పట్టుఉంటే ఇతర భాషలు తేలిగ్గా వస్తాయని, భాష పై ఉద్యమాలు తేవాలని ప్రతి ఒక్కరు భాష కోసం నడుము కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సోమరౌతు శ్రీనివాసరావు అన్నారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు భాష గేయాలను బెల్లంకొండ వెంకట్ ఆలపించారు. ఈకార్యక్రమంలో బొల్లిమంత కృష్ణ మాష్టర్, మార్కండేయులు ఒతుకోలు, రామరాజు, రీహాన్ తదితరులు పాల్గొన్నారు.



# అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి





- ◆ స్పేస్ టెక్ ఉంటేనే దేశ అభివృద్ధి
- ◆ విజ్ఞాన్స్‌లోనే ఉపగ్రహం తయారు చేయాలి
- ◆ హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్
- ◆ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.క్రిష్ణ బాబు
- ◆ విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య
- ◆ డాక్టర్ పావులూరి సుబ్బారావు
- ◆ ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. శేషగిరిరావు
- ◆ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్ 2026

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతరిక్ష సాంకేతిక రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదగడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ మరియు హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్2026"ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్‌ను 'లెవరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్2047' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ఆధ్వర్యంలో పబ్లిష్ చేసిన మొట్టమొదటి "స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్"ను అతిథులందరూ కలిసి ఆవిష్కరించారు.

### ప్రారంభమైన సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ 2026 పోటీలు

అమరావతిలోని సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న "సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్2026" పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో కాలేజీ స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, స్కూల్ స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రభుత్వాలు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం వల్లే ప్రస్తుతం సుమారు 300 స్టార్టప్‌లు ఈ రంగంలో ఏర్పడి వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు.

**యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు :** ఏపీ రాష్ట్ర ప్రభుత్వ మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.క్రిష్ణ బాబు

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ప్రభుత్వ మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.క్రిష్ణ బాబు మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో ప్రవేశించే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు. దేశంలోని టెక్నాలజీ పూల్‌లో ఏపీ వాటా 20 శాతం ఉందని, ఇది మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. వికసిత్ భారత్2047 లక్ష్య సాధనలో అంతరిక్ష సాంకేతికత కీలకం కానుందని, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.

విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన ఉన్న చోట ఆ దేశం అభివృద్ధి చెందుతుందనే ఒక నానుడిని గుర్తు చేస్తూ, స్పేస్ టెక్నాలజీ కేవలం శాస్త్రవేత్తలకే పరిమితం కాకుండా, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా మారిందని అన్నారు. అనంత్ టెక్నాలజీస్ సీఎండీ విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ స్వయంగా ఉపగ్రహం తయారు చేయాలన్నారు. అంతరిక్ష సాంకేతికత ప్రతి సామాన్యుడికి చేరాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులే సొంతంగా ఒక శాటిలైట్‌ను తయారు చేసి ప్రయోగించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. శేషగిరిరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటే చంద్రుడు, అంగారకుడు వంటి గ్రహాలపై లభించే వనరులను కూడా భవిష్యత్తులో వినియోగించుకోవచ్చని అన్నారు. సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్2026 ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టీ.క్రిష్ణ బాబు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సీఎండీ మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. శేషగిరిరావు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, వర్సిటీ అడ్వైజర్, మాజీ డీజీపీ మాలకొండయ్య, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్పందించే హృదయం కలిగిన నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ : చదలవాడ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకో వడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించడానికి నరసరావుపేట నియోజకవర్గం కోటప్పకొండకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కోటప్పకొండ ఘాట్ రోడ్ కారులో పైకి వెళుతున్నప్పుడు పమిడిపాడు గ్రామానికి చెందిన అనిల్ సాయి అనే స్టూడెంట్ తిరుమల కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు పవన్ కళ్యాణ్ కి తను బాగా చదువుతానని నాకు లాప్టాప్ కావా లని అర్జీ ఇవ్వటం జరిగింది. ప్రారంభోత్సవం అనంతరం తిరిగి ప్రయాణంలో హెలికాప్టర్ ఫ్లయింగ్ లోనే ఆ అర్జీ ని పరిశీలించిన డిప్యూటీ సీఎం మరియు వారి సిబ్బంది హెలికాప్టర్ నుండి ఆ యొక్క డీటె యిల్స్ ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయడం జరిగింది. హెలికాప్టర్ మంగళగిరి క్యాంప్ ఆఫీసులో దిగేలోపే ఆ యొక్క స్టూడెంట్ కి శాసనసభ్యులు ఫోన్ చేసి పార్టీ కార్యాలయానికి రామని చెప్పారు. వచ్చిన వెంటనే ఆ యొక్క స్టూడెంట్ కి లాప్టాప్ ని అందజేయడం జరిగింది. అనిల్ సాయి ఆనందాన్ని వ్యక్త పరుస్తూ నేను ఇచ్చిన ఒక అర్జీ వెంటనే స్పందించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నా కోరికను నెరవేర్చాలని సంతోషాన్ని వ్యక్తపరిచాడు. శాసన సభ్యులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనని విజయవంతం చేసిన పోలీసుల కి మరియు అధికారులకు ప్రత్యేకమై న ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన వీర మహిళలు జనసేన నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెనుమూలి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెనుమూలి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయ్ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల పై చూసినలు చేశారు. విత్తన శుద్ధి మట్టి రేణువుల పరిమాణం ఆధారంగా నేలలో నీటిని నిలువు చేసుకునే సామర్థ్యం, జీవ శిలీంద్ర నాశనితో సేంద్రియ ఎరువులు నేలపై చల్లడం తదితర అంశాలను ప్రయోగాత్మంగా రైతులకు తెలియజేశారు. పంటలో సమీకృత యాజమాన్య పద్ధతులు ఆలంబిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు మరియు నాణ్యమైన పంటను పండించవచ్చునని పొలంబడి కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు, వ్యవసాయ సహాయకులు నాగ భార్గవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా నసకాలంలో జరగాలి

### – నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా నిర్దేశిత సమయపాలన పాటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం చుట్టగుంట సెంటర్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ తెచ్చుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకుడదన్నారు. క్యాంటీన్ లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని అందరికీ కనిపించేలా ఉంచాలన్నారు.

## శివునికి గొడుగులు బహూకరణ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** నల్లపాడులో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానము దేవస్థానమునందు శ్రీ స్వామివారికి అలంకరణ నిమిత్తమై రాబోవు శివరాత్రి పర్వదినమునకు గ్రామోత్సవము నకు ఉపయోగించు రెండు గొడుగులు స్వామివారికి భక్తులు బహుకరించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి దివి వెంకటేశ్వర్లు తెలిపారు. నల్లపాడు గ్రామానికి చెందిన మునగా వీరయ్య – వెంకాయమ్మ దంపతులు గొడుగులతో పాటు అలంకరణకు పరదా, రెండు విసిరిలు, రెండు తోంబీలు తోరణములు అందజేసినట్లు తెలిపారు. ఈ వస్తువులను చెన్నై నుండి ప్రత్యేకంగా దేవస్థానం కొరకు తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసన్నాంజనేయ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలను అభినందించారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను అరెస్టు దారుణం

### లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన రాయితీలను ప్రభుత్వం విడుదల చేయాలని నిరసన తెలుపుతున్న వారిని అరెస్ట్ చేయటం హేయమైన చర్యని లోక్ జనశక్తి పార్టీ ( రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన ను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల మంది పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు నాలుగేళ్లుగా రాయితీయులు మంజూరు చేయలేదని చెప్పారు. దింతో వీరు ఆర్థిక ఇబ్బందులతో పాటు పరిశ్రమలు కుదేలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికీ రావాల్సిన న్యాయమైన నిధుల కోసం కొన్ని నెలలుగా నిరసన తెలుపుతున్నారని, వీరికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా బుధవారం ఏపీ ఐఐసీ వద్ద నిరసన తెలుపుతున్న వారిని మంగళగిరి, తాడేపల్లి పోలీస్ లు అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని సర్కార్ చెబుతున్న మాటలను ఆచరించకపోగా వారిని ఇలా అరెస్ట్ చేయటం తగదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వారికి రావాల్సిన న్యాయమైన నిధులను వెంటనే విడుదల చేసిన వారిని ఆదుకోవాలని ఆయన సూచించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా
# కలిసిన అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ను గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పొన్నూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చేస్తున్న అక్రమాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై పెడుతున్న అక్రమ కేసులు దౌర్జన్యాలను వివరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడటమే కాక డివిసి హాస్పిటల్ లో పేదలకు ఉచిత వైద్యం జరగడం లేదని, సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను గురించి తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఫ్లెక్సీల విషయంలో వివాదాలు సృష్టించి పోలీసులను ఉపయోగించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నరేంద్ర అక్రమంగా కేసులు పెట్టి హింసిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాల విషయంలో అవసరమైతే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉండాలని సూచించారు.

## ఘనంగా శ్రీభావనా ఋషి స్వామి కళ్యాణ మహోత్సవం



**తెనాలి మేజర్ న్యూస్ :** శ్రీ భద్రావతి సమేత శ్రీ భావ నా ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం స్వామి అమ్మవార్లను పొగడ మాను రథముపై ఊరేగింపు కార్యక్రమం మేళతాళములు కోలాటం తదితర కార్యక్రమాలతో అత్యంత వైభవపేతముగా నగరోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్ద శ్రేష్ఠులు జొన్నాదుల కృష్ణ సత్యనారాయణ, జొన్నాదుల కోటేశ్వరరావు, పద్మశాలీయ బహు తమ సంఘ గౌరవాధ్యక్షులు జొన్నాదుల మహేష్ అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు దేవస్థానం చైర్మన్ హరి గోపాల్ పంచుమర్తి భాస్కర్ గట్టు బాలశ్రీనివాసరావు జొన్నాదుల మదన్మోహన్ తాడిపర్తి శ్రీనివాసరావు ఆకురాతి శ్రీనివాసరావు గుంటిధనలక్ష్మి, అనేకమంది పద్మశాలీయ సంఘీయులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు
### రూ.5.77 లక్షల ఆపరాధ రుసుము వసూలు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** విద్యుత్ చౌర్య నివారణ చర్యలలో భాగంగా మంగళగిరి, బేతపూడి, కృష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, యర్రబాలెం గ్రామాల్లో విద్యుత్ విభాగం విజిలెన్స్ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను విజిలెన్స్ పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎల్.ఎన్. మూర్తి, ఆపరేషన్ సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు నేతృత్వంలో నిర్వహించారు. మొత్తం 37 మంది అధికారులు, 112 మంది సిబ్బందితో 37 బృందాలుగా ఏర్పడి 2,355 విద్యుత్ సర్వీసులను పరిశీలించగా, అక్రమ విద్యుత్ వినియోగం, అనుమతించిన లోడుకు మించి వినియోగం గుర్తించడంతో మొత్తం రూ.5.77 లక్షల ఆపరాధ రుసుము విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ తనిఖీల్లో ఆపరేషన్ డీఈఈ సురేష్‌బాబు, డీపీఐ (విజిలెన్స్) డీఈఈలు రవికుమార్, మల్లిఖార్జున ప్రసాద్, శ్రీనివాసరావు, ఆపరేషన్ ఏఈఈ చిన్నమంగరావు, డీపీఐ (విజిలెన్స్) ఏఈఈలు శివశంకర్, కోటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులు 9440812263, 9440812360 నంబర్లకు ఫోన్ చేయవచ్చని లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని అధికారులు తెలిపారు. విద్యుత్ మీటర్ సీల్స్ సక్రమంగా ఉంచాలని, చౌర్యానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం
### బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులుగా చెరుకూరి తిరుపతిరావు బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, జిల్లా పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు తన అధ్యక్షత కాలంలో పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను క్రమబద్ధంగా, దృఢంగా అమలు చేసి విజయవంతం చేశామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో గుంటూరు జిల్లా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సారథ్యం కార్యక్రమాన్ని భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం ద్వారా గుంటూరు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ఏడాది కాలంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులకు, మండల అధ్యక్షులకు, కార్యకర్తలకు చెరుకూరి తిరుపతిరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు జాతీయ స్పైసెస్ బోర్డ్ సభ్యులు కొత్తూరి వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు, బీజేపీ రాష్ట్ర మీడియా కోకన్వీనర్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, ఎదర్ శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస యాదవ్ చరక కుమార్ గౌడ్, పాలపాటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకు అభినందనలు తెలియజేశారు.

# 13 కేజీ వెండి, రూ. 30లక్షల భారీ చోరీ కేసును చేదించిన సిఐ, ఎస్ఐ




**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామ శివారులో ఇటీవల 13కేజీ వెండి, రూ. 30లక్షల భారీ చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దుర్గి మండలం,దుర్గి గ్రామానికి చెందిన కలపవాయి నాగ సాంబశివరావు ఫిర్యాదు మేరకు.. ఈనెల 17వ తారీఖున సాయంత్రం 3గంటల సమయంలో మాచర్ల నుండి కారంపూడి మీదుగా పిడుగురాళ్లకు కారులో తీసుకువెళ్తున్న కలపవాయి నాగ సాంబశివరావు గుమస్తా కోటేశ్వరావు కుమారుడు అనిమిశెట్టి సాయి వెంకటేష్, తిరుమల వాసు నరమాలపాడు గ్రామ శివారులో ఆగి భోజనం చేస్తున్న సమయంలో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి 13 కేజీల సిల్వర్, రూ. 30లక్షల డబ్బులను దొంగలించారు. దీంతో కలవాయి నాగ సాంబశివరావు కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి.. విచారణ ప్రారంభించి ఐదుగురు నిందితులను పిడుగురాళ్లలోని తమ నివాసం వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ శరత్ బాబు, ఎస్సై వాసు గురువారం మీడియా సమావేశం లో తెలిపారు. ఏ1గా బొమ్మనేడి శ్రీనివాసరావు, ఏ2గా అనుముల శెట్టి సాయి వెంకటేష్, ఏ 3గా కందుకూరి నాని, ఏ 4గా పెళ్లూరి ఆంజనేయులు, ఏ 5గా మొగిలి అఖిల్ అనే ముద్దాయిలను పోలీసులు గురువారం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఐదుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై .. కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించలేక .. తేలికగా డబ్బులు సంపాదించాలని పథకం ప్రకారం.. ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే నిందితుల వాడిన టూ వీలర్ మూడు బైక్ లను, సెల్ ఫోన్ లను సిజ్ చేయడం జరిగిందని వెల్లడించారు. అనంతరం వారిని గురజాల కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసు చేదించడంలో సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు.

## దేవాలయానికి కేటాయించిన స్థలం
# కబ్జా - అక్రమంగా నిర్మాణాలు

- మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకి పోలీసులకి ఫిర్యాదు
- ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం
- ఇదేమని అడిగిన స్థానిక ప్రజలపై కబ్జాదారుల దౌర్జన్యం



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** దేవాలయం నిర్మించుకునేందుకు కేటాయించిన స్థలాన్ని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి అందులో అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారు. ఇదేమని అడిగిన స్థానిక ప్రజలపై కబ్జా దారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఇది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల దాసరి పాలెం గ్రామంలోని చంద్ర రాజేశ్వరరావు కాలనీలో జరుగుతుంది. స్థానిక ప్రజలు చెప్పిన వివరాల ప్రకారం సుమారు ఇరవై సంవత్సరాల క్రితం ఈ కాలనీ ఏర్పాటైంది. కాలనీ ఏర్పాటు చేసినప్పుడే సుమారు 500 గజాల స్థలాన్ని కేటాయించారు. కేటాయించిన 500 గజాల స్థలంలో ఇప్పుడు 150 గజాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు. దేవాలయం స్థలాన్ని కబ్జా చేసిన వారినలో లక్ష్మీ, వీర్ల అంకమ్మ, శివ, శ్రీనివాసు, ఏడుకొండలు ఉన్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అంతేకాక కబ్జా చేయడమేకాక ఆ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు కూడా జరుపుతున్నారు. ఈ విషయమై స్థానికులైన నేనావత్ దేవా నాయక్, ఖాసీం, శ్రీనివాసరావు, వెంకట్రావు, వాసు, హేమంత్ కాంత్ కలసి వెళ్ళి అక్రమంగా నిర్మాణం జరుపుతున్న కబ్జాదారులని అడుగగా వారు అడిగిన వారిపై దుర్భాషలకు దిగారు. అంతేకాక వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఇదే విషయమై కలసి నేనావత్ దేవా నాయక్, ఖాసీం, శ్రీనివాసరావు, వెంకట్రావు, వాసు, హేమంత్ కాంత్ నల్లపాడు పోలీసు స్టేషన్ లోను, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోను పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. కాబట్టి దేవాలయ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు జరుపుతున్న వారినుంచి దేవాలయ స్థలాన్ని కాపాడి, ఫిర్యాదు దారులపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరతున్నారు.

# శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పూర్తి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని పాత మంగళగిరిలో ఈనెల 23న శ్రీ పద్మశాలీయ బహూత్తమ సేవా సంఘం ఏసీ కళ్యాణ మండపంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు పాత మంగళగిరి శ్రీ పద్మశాలియ బహూత్తమ సేవా సంఘం అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు అన్నారు. ఈ మేరకు కళ్యాణ మండపంలో గురువారం ఆయన ఉత్సవానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. 23న ఉదయం స్వామివారి పెండ్లి కుమారుని ఉత్సవంతో పూజలు ప్రారంభమవుతాయన్నారు. రాత్రి శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. కళ్యాణం సందర్భంగా రాత్రి బోస్ బొమ్మ సెంటర్లో కూచిపూడి నృత్య ప్రదర్శన, మ్యూజికల్ నైట్ వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళ్యాణం అనంతరం ఉదయం పులి వాహనంపై స్వామి వార్ల గ్రామం నిర్వహించడం జరుగుతుందన్నారు. సహాయ కార్యదర్శి వూట్ల వెంకట సాంబశివరావు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం అనంతరం 24వ తేదీన మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. 29న జరిగే స్వామి వారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. కావున పట్టణ పరిసర ప్రాంతాల్లోని పద్మశాలీయ కుల బాంధవులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వార్లను దర్శించుకుని తీర్థ, అన్న ప్రసాదాలను స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఊట్ల శ్రీమన్నారాయణ, జంజనం వెంకట సాంబశివరావు మాచర్ల నాగేశ్వరావు, వూట్ల లక్ష్మి కుమారస్వామి, నరసింహారావు, గంజి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో మరో 10వేల క్యాన్సర్ వ్యాక్సిన్లు వేయాలి

### ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రూ. 10 వేలు విలువ చేసే క్యాన్సర్ వాక్సిన్ 2500 మంది బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారు వేయటం అభినందనీయం అని, మంగళగిరిలో మరో 10 వేల మంది బాలికలకు ఈ వాక్సిన్ అందించాలని ఏ పీ ఎం ఎస్ ఐ డి సి చైర్మెన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ చిల్లపల్లి శ్రీనివాసరావు తాడేపల్లి రోటరీ క్లబ్ ప్రతినిధులకు సూచించారు. గురువారం ఉదయం మంగళగిరి లోని జనసేన నియోజకవర్గ కార్యాలయం లో రోటరీ ప్రతినిధులు చిల్లపల్లిని కలిసి ఘనంగా సన్మానించి.. జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ కుటుంబ వ్యవస్థ లో మహిళలు మూలస్తంభాలుగా నిలేస్తే.. విద్యార్థినిలకు క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ వేసి మహిళా సాధికారతకు రోటరీ క్లబ్ తోడ్పడింది అని.. ఇటువంటి మహత్తర కార్యంలో ముఖ్య అతిథిగా తనను పిలిచి భాగస్వామ్యం చేసినందుకు తాడేపల్లి రొటరీ క్లబ్ వారిని అభినందించారు. తాడేపల్లి రొటరీ క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ జొన్న రాజేష్ మాట్లాడుతూ...తాడేపల్లి లో డీజీపీ ఆఫీస్ ప్రక్కన గోపు గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఫ్రీ క్యాన్సర్ వాక్సినేషన్ క్యాంపులో ఏ పి ఎం ఎస్ ఐ డి సి ఛైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా రావటమే కాకుండా.. జిల్లా వైద్యశాఖ అధికారులతో మాట్లాడి 50 మంది హాస్పిటల్ సిబ్బంది, హెల్త్ ఆఫీసర్స్, అత్యవసర మందులు, అంబులెన్సులు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు జొన్న రాజేష్, రామకృష్ణ, పలగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు**



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** రాష్ట్రములోని పశుపోషకులకు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తూ.. జీవనోపాధిని అందిస్తుందని అసిస్టెంట్ డైరెక్టర్ డా" శ్రీనివాసరావు తెలిపారు. పశు వైద్యశాల పిడుగురాళ్ల పరిధిలో పిడుగురాళ్ళ,కారంపూడి మండలాలు కలిగి ఉన్నాయన్నారు. ప్రభుత్వం పశు సంవర్ధన సేవలు, పశు సేవకులకు మరింత చేరువ చేయడానికి జనవరి 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జన్మభూమి తరహాలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. పశువులకు, జీవాలకు నట్టల నివారణ మందులు త్రాపించడం, ఎదకురాని, చూలు కట్టని పశువులకు పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు అందించటం, గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించటం, ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భధారణ సేవలు అందించటం, పశు పోషకులకు,జీవాల పెంపకం దారులకు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గోకులాల గురించి, బహువార్షిక పశుగ్రాసాల సాగు గురించి వివరించటం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఇంటి వద్దనే పశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 1962వాహనాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పశు బీమా పథకం గురించి రైతు సోదరులకు పశు పోషకులకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు.

## 151 సీట్ల నుండి 11 సీట్లకు దిగివచ్చిన కూడా అదే అబద్ధాలు

### – గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఈరోజు ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూడటం జరిగింది. గురిగింజ సామెత లాగా తన నలుపు తనుకు తెలియదన్నట్లు 2019 –2024 మధ్య చేసిన అరాచకాలు హత్యలు, ధమనకాండలు, సొంత చెల్లెలపై, కన్నతల్లి పై నిందలు వేసి బయటికి పంపించారు. పిన్ని నుదుటపై తిలకం చెరిపేసినారో, బాబాయ్ హత్య ఏ విధంగా చేయించారో, చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని ఏ విధంగా అవమానపరిచారో, పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని ఏ విధంగా అవమానపరిచారో, లోకేష్ ను ఏ విధంగా అవమానపరిచారో మనం చూసాం, ఈ రోజు 151 నుండి 11 సీట్లకు దిగివచ్చినా కూడా అవే అబద్ధాలు, అసత్య ప్రచారాలు మళ్లీ మేము అధికారంలోకి వస్తే మా వాళ్ళు చంపుతారు, నరుకుతారు, పొడుస్తారు, రఫా.. రఫా..అంటే తప్పేంటి, నరికితే తప్పేంటి, చంపితే తప్పేంటనీ 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఇష్టానుసారంగా నోరు పారేసుకుని, కార్యకర్తలను రెచ్చగొట్టి చంపమన్నటం, గురజాల నియోజకవర్గంలో పిన్నెల్లి గ్రామం 2019 – 2924 మధ్య ఒక అరాచక నిలయంగా మారిపోయింది. ఆ అరాచకంలో భాగంగా ఓ దళితుడిని చంపారు, ముస్లిం వ్యక్తిని చంపారు, 40,50 మందిని పాలు చేతులు విరగొట్టారు, మహిళలపై అత్యాచారాలు చేశారు, 2 వేల ఎకరాలు బీడు భూములుగా మార్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా దళితులపై హత్యాకాండ జరిగిందని మాట్లాడుతున్నావ్, నీ హయాంలో గురజాల నియోజకవర్గం లో దోమతోటి విక్రమ్, యోహాన్, ఇశ్రాయ ఈ విధంగా ఎంతోమంది దళితులను చంపారో జగన్మోహన్ రెడ్డి, మల్లా మేము వస్తే చెట్టు మానులైతాయ్ అని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్, నిన్ను అధికారంలోకి రానిచ్చే సమస్యే లేదు, నువ్వు 5 సంవత్సరాలలో వాడిన భాషా, నువ్వు చేసిన అవమానం, రాష్ట్రంలో నువ్వు చేసిన అరాచకం, 5 సంవత్సరాలు అయినా ప్రజలు మర్చిపోలేదు, ఓడిపోయినా కూడా మీలో బుద్ధి, జ్ఞానం, ఇంగిత జ్ఞానం మీకు రాలా, ఈరోజు కూడా బెదిరించే విధంగా మాట్లాడుతున్నారు. గురజాల నియోజకవర్గం చాలా ప్రశాంతంగా ఉంది, రాష్ట్రంలో ఇబ్బంది పరిస్థితిలో తలెత్తకుండా చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారు. అలాగే గురిజాల నియోజకవర్గంలో ఒక్క ప్రతీకర చర్య లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు మేము చేస్తున్నాం, రాజకీయాలు శాంతం అయితే చేయండి, అబందాలు వేయాలని చూస్తే తిప్పి కొడతాం, నీలాంటి అరాచక వాదులను రాష్ట్రంలో అధికారంలోకి రానిచ్చే సమస్య లేదు, ఇది గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం జగన్మోహన్ రెడ్డికి ఉంది, గురజాల నియోజకవర్గం లో 8 మంది చిన్నపిల్లలు మైనింగ్ గుంతల్లో, 12 మీ కార్యకర్తలు చేతుల్లో హత్యకపడ్డారు. 20 మంది పేర్లు ఎస్ పి కి పంపిస్తాను, దానికి సమాధానం చెప్పాల్సిన పని ఉంది. అసత్య ప్రసారాలను ఖండిస్తున్నాం, నీకు మహిళల పట్ల ఇంగిత జ్ఞానం లేకుండా రాజధాని మహిళలపై మీరు ఉపయోగించిన భాష, మీ చెత్త పేపరు సాక్షి లో వచ్చే వార్తలు ప్రజలు గమనిస్తున్నారు. అసత్యప్రసాలు ఇప్పటికైనా మానుకో వాలనీ జగన్మోహన్ రెడ్డిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మున్సిపల్ బదిలీ ఉద్యోగుల అభినందన సభ



**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో తెనాలి పురపాలక సంఘంలో వివిధ హోదాలలో పనిచేసి ఆయా ప్రదేశాలకు బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు అభినందన సభ గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ మేనేజర్ గా బదిలీ పై వెళుతున్న ఉమాశంకర్, వాణిశ్రీ, విజయశాంతి, హెల్త్ అసిస్టెంట్లుగా పని చేస్తూ శానిట ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన లక్ష్మీనారాయణ గుమ్మడి ప్రసాద్ లను మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వివిధహోదాల్లో పనిచేసి బదిలీ అవుతున్న సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని వారి సేవలను గుర్తు చేశారు. ఆరోగ్యశాఖ అధికారి యేసు బాబు మాట్లాడుతూ ఉద్యోగాలలో బదిలీలు సాధారణమని కానీ ఇప్పటివరకు పని చేసిన వారు బదిలీ కావటం బాధాకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆర్వో రాంప్రసాద్, మున్సిపల్ మేనేజర్ జయకర్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడికత్తితో ముక్కు కోసిన ప్రియుడు



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలో కోడికత్తితో ముక్కు కోసిన ప్రియుడు. వివరాల్లోకి వెళితే, అక్రమ సంబంధం నేపథ్యంలో చెరుకూరి మరియమ్మ(35)అనే మహిళ కొంతకాలంగా ప్రియుడితో దూరంగా ఉండటంతో కక్ష్య కట్టి ఇంట్లో నిద్రిస్తున్న తనపై కత్తితో ముక్కును పూర్తిగా కోసాడన్న బాధితురాలు. స్థానికులు108 కి ఫోన్ చేసి మరియమ్మను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించడంతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపిన వైద్యులు.

## సొసైటీ ఎరువుల అమ్మకాల్లో గోల్ మాల్

- రూ. 34.58 లక్షల నిధుల ను స్వాహా చేసిన దమ్మాలపాడు గోడౌన్ నిర్వాహకుడు
- ధూళిపాళ్ల సహకార సంఘం చైర్మన్ ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి మండల పరిధిలోని ధూళిపాళ్ళ గ్రామంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ముప్పాళ్ళ మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఎరువుల విక్రయ కేంద్రం నిర్వహిస్తున్నారు., దానికి సంఘం మేనేజింగ్ కమిటీ ద్వారా నియమించబడిన అల్లూరి మల్లినాథ శర్మ కు ఎరువుల స్వీకరణ, నిల్వ, విక్రయాలు, అమ్మకపు డబ్బును సంఘం ఖాతాలో జమ చేయడం వంటి బాధ్యతలు అప్పగించారు. సంఘం రికార్డుల ప్రకారం గత ఏడాది మార్చి చివరినాటికి నాటికి 11,705 ఎరువుల సంచులు నిల్వ ఉండాలి. గత ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నుంచి ఏడాది జనవరి 5వ తేదీ వరకు వరకు 22,092 ఎరువుల సంచులు గోడౌన్‌కు సరఫరా చేశారు. వీటిలో 24,389 సంచులు అమ్మినట్లు రికార్డుల్లో చూపించారు.. లెక్కల ప్రకారం 9,408 సంచులు నిల్వ ఉండాలి, కానీ ఏడాది జనవరి 5వ తేదీ నాటికి జరిగిన భౌతిక తనిఖీలో కేవలం 5,845 సంచులు మాత్రమే ఉండటంతో 3,563 సంచుల కొరత ఉన్నట్లు తేలింది. జనవరి 7వ తేదీన నిందితుడు కొరతను అంగీకరించి రెండు రోజుల్లో రూ. 34,58,668 లు చెల్లిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. గడువులోగా చెల్లించకపోవడంతో నిందితుడు సంఘం ఆస్తిని దుర్వినియోగం చేశాడని ధూళిపాళ్ల సహకార సంఘం సొసైటీ చైర్మన్ కంచేటి సుబ్బారావు ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ పి.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## వాసవి ఐ కేర్ సమస్త ప్రత్యేకమైన డ్రైవర్ల దృష్టి పరిశీలన

### – రోడ్డు భద్రతా వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ
### – ప్రాంతీయ రవాణా అధికారి కే. శ్రీహరి

**మంగళగిరి మేజర్ న్యూస్ :** వాసన్ ఐ కేర్ సంస్థ ప్రత్యేకమైన డ్రైవర్ దృష్టి పరిశీలన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రాంతీయ రవాణా అధికారి కె. శ్రీహరి అన్నారు. గురువారం వాసవి ఐ కేర్ ఆధ్వర్యంలో డ్రైవర్ దిష్టి పరిశీలన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన బ్రోచెర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని వాసవి ఐ కేర్ సంస్థ ప్రత్యేకమైన డ్రైవర్ల దృష్టి అరచేలన పరిశీలన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. జనవరి 11వ,తేదీ నుండి ఫిబ్రవరి 11వ,తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రచారం




కొనసాగుతుందని చెప్పారు. ఆటో, టాక్సీ, లారీ, ఆర్టీసీ బస్సు,ఇతర ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లందరికి ఈ ఉచిత కంటి పరీక్ష సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా డ్రైవింగ్ సమయంలో దృష్టిలోపాలు ప్రమాదాలకు అవగాహన కల్పించడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స అందిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 180 కేంద్రాలు 700 మందికి పై నిపుణులైన వైద్యులతో సేవలందిస్తున్న వాసన్ ఐ కేర్, అత్యధునిక పరికరాలతో తక్షణ నిర్ధారణ, చికిత్స అందిస్తుందని తెలిపారు. చిన్నపాటి దృష్టిలోపం కూడా భారీ ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందనిఅన్నారు. డ్రైవర్ల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని, రోడ్డు భద్రతను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమం లో ఆర్ టి ఓ ఇన్స్పెక్టర్లు కే.మల్లేశ్వరి, జి సౌజన్య, డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి. లక్ష్మీప్రసన్న, డాక్టర్ టి. అనురాధ, డాక్టర్ వి.గీతాంజల వాసన్ ఐ కేర్ మేనేజర్ గంగిశెట్టి గోపీకృష్ణ, మార్కెటింగ్ మేనేజర్ వెంకట్రామ, హాస్పటల్ సిబంది పాల్గొన్నారు.